


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | సోమవారం 24, ఫిబ్రవరి 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-



# భద్రాద్రి పవర్ ప్లాంటు పనులు వేగవంతం చేయండి

**డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క**

అక్షర విజేత, హైదరాబాద్:

భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు జెన్కో అధికారులను ఆదేశించారు. ఆదివారం ప్రజాభవన్లో భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం అభివృద్ధి పురోగతి పనులపై జెన్కో అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్షించారు. ఈ సమావేశానికి ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా హాజరయ్యారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బిహెచ్ఎల్ కంపెనీ వారు అగ్రిమెంట్ ప్రకారం చేయాల్సిన ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ పెండింగ్ పనులను పూర్తి చేయడానికి నిర్దిష్ట గడువు నిర్దేశించి దానికి అనుగుణంగా పనులు చేయించాలని అధికారులకు సూచించారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ యూనిట్-1 ఉత్పత్తికి సంబంధించి కాలిపోయిన జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల గురించి ఆరా తీశారు. మరమత్తు పనులు చేయడానికి టెండర్ పిలిచామని, పనులు పురోగతిలో ఉన్నాయని చీఫ్ ఇంజనీర్ పి.వి శ్రీనివాస్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

-మిగతా 2లో

## స్వామివారి బంగారు దివ్య విమాన గోపుర
# మహా కుంభాభిషేక సంప్రోక్షణ



- సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- స్వామి వారికి సిఎం దంపతుల ప్రత్యేక పూజలు
- సిఎంకు అధికారుల ఘన స్వాగతం
- పండితుల వేద ఆశీర్వచనము
- స్వర్ణ విమాన గోపురం ఎత్తు 50.5 అడుగులు.
- ఇందుకు 68 కేజీల బంగారాన్ని వాడారు.
- ఇందుకు రూ.3.90 కోట్లు ఖర్చు అయ్యింది.
- మార్చి 1 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు



వివరాలు 2లో..



# ఎమ్మెల్సీ ఎన్నికలకు చురుగ్గా ఏర్పాట్లు

**తెలంగాణ ఎన్నికల ముఖ్య అధికారి సి.సుదర్శన్‌రెడ్డి**

అక్షర విజేత, హైదరాబాద్:

27న జరగనున్న మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రులు, వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలంగాణ ఎన్నికల ముఖ్య అధికారి సి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్కేభవన్ నుంచి ఎన్నికల సన్నద్ధతపై

-మిగతా 2లో






# యుజీసీ నెట్ ఫలితాలు విడుదల

అక్షర విజేత,న్యూఢిల్లీ

యుజీసీ నెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (JRF), వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హత కోసం ఏటా 2సార్లు యూజీసీ నెట్ అర్హత పరీక్షను నిర్వహిస్తుంది. మొత్తం 85 సబ్జెక్టుల్లో ఈ పరీక్షలు జరుగుతుండగా.. యూజీసీ నెట్ డిసెంబర్ 2024 ఫలితాలు ఆదివారం ఉదయం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ https://ugcnet.nta.ac.in/లో తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు ఎంటర్ చేసి స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఎన్టీయే తెలిపింది. యూజీసీ నెట్‌కు సంబంధించిన 'కీ' ఫిబ్రవరి 3న విడుదలైన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు 6.49 లక్షల మంది హాజరవ్వగా.(JRF), అసిస్టెంట్ ప్రొఫెసర్ కోసం 5,158 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్, పీహెచ్‌డీ అడ్మిషన్‌కు 48,161 మంది, పీహెచ్‌డీ కోసం 1,14,445 అర్హత సాధించారు .



# మూడు రోజులు మద్యం దుకాణాలు బంద్

- 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు
- 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు

వివరాలు 2లో..

# రేపే అకౌంట్లలోకి పీఎం కిసాన్ నిధులు

అక్షర విజేత, హైదరాబాద్:

పీఎం కిసాన్ 19వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం రేపు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయనుంది. బిహార్‌లోని భాగల్పూర్‌లో జరిగే కార్యక్రమంలో పీఎం నరేంద్ర మోడీ నిధులు విడుదల చేస్తారు. దేశంలోని 9.8 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.22వేల కోట్లు జమ చేయనున్నారు. కాగా తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 70లక్షలకుపైగా రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. రూ.1,460 కోట్లకుపైగా నిధులు విడుదల కానున్నాయి.





# దుబాయ్‌లో జాబ్..లక్షల్లో జీతం



వివరాలు 7లో..

# స్వామివారి బంగారు దివ్య విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ





**అక్షర విజేత, హైదరాబాద్:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బంగారు విమాన గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమం ఉదయం 11.54 గంటలకు వానమామలై మఠం 31పీఠాధిపతులు శ్రీ మధుర కవి రామానుజ జీయర్ స్వామి దివ్య మంగళ శాసనాలతో వేద పండితులు, రుత్విక్కులు, పారాయణాలు, భక్తుల జయజయధ్వానాలు, వేదమంత్రాలు మంగళ వాయిద్యాల మధ్య సీఎం రేవంత్ రెడ్డి స్వామివారి బంగారు విమాన గోపురాన్ని లక్ష్మీనరసింహస్వామి వారికి అంకితం ఇచ్చారు. యాగస్థలికి చేరుకొని మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఉత్తర రాజగోపురం నుంచి నేరుగా స్వర్ణ గోపురం పైకి చేరుకున్నారు. మహా సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం త్రితల రాజగోపురం నుంచి ఆలయంలోకి చేరుకున్నారు. స్వామి వారికి సిఎం రేవంత్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, దేవదాయ శాఖ కమిషనర్ శైలజ రామ అయ్యార్,కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్లు వీరా రెడ్డి, ఈవో భాస్కర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

**మామూలు గోపురం కాదు:**

స్వర్ణ విమాన గోపురం ఎత్తు 50.5 అడుగులు. దీనికి పూర్తిగా బంగారంతో తాపడం చేశారు. ఇందుకు 68 కేజీల బంగారాన్ని వాడారు. ఇందుకు రూ.3.90 కోట్లు ఖర్చు అయ్యింది. అలాగే.. గోల్డ్ ప్లేట్ తయారీ, ఏర్పాటు కోసం మరో రూ.8 కోట్లు అయిపోయాయి. చెన్నైకి చెందిన మెసర్స్ స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ఈ పని చేసింది.

యాదగిరిగుట్ట ఆలయాన్ని నిర్మించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే. కానీ.. బంగారు విమాన గోపురాన్ని అప్పటికి ఏర్పాటు చెయ్యలేదు. 2021నాటికి గోపురానికి తాపడం చెయ్యడానికి 125 కేజీల బంగారం అవసరం అని అప్పటి ప్రభుత్వం అనుకుంది. కానీ ఈ అంచనాలు దాదాపు డబుల్ ఉన్నట్లైంది. ఇప్పుడు 68 కేజీలతోనే తాపడం పూర్తైంది. ఏది ఏమైనా ఈ బంగారు గోపురం అయ్యే వరకూ.. భక్తుల్లో కొంత అసంతృప్తి అలాగే ఉండిపోయింది. ఇప్పుడు స్వర్ణ గోపురం కారణంగా.. యాదగిరి గుట్టను చూస్తే.. తిరుమల శ్రీవారి ఆలయాన్ని చూసినట్లే ఉంది అంటున్నారు.

గత ప్రభుత్వం మొదలుపెట్టిన పనులను చకచకా పూర్తి చెయ్యడంలో కాంగ్రెస్ ప్రభుత్వం జోరుగానే ఉంటోంది. మార్చి 1 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు యాదగిరి గుట్టలో జరుగుతాయి. ఆలోపే ఈ స్వర్ణ గోపురం పనులు పూర్తవ్వడం మంచి పరిణామం. అందువల్ల ఇకపై ఈ ఆలయానికి వెళ్లేవారికి.. సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతి కలగడం ఖాయం





# మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్

తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మద్యం దుకాణాలు మూతపడబోతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది ఎన్నికల సంఘం. ఇక ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు తెలంగాణ ప్రభుత్వం ఈ ఆదేశాలను జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ నాలుగు జిల్లాల్లో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికల పోలింగ్ ఈనెల 27వ తేదీన జరగనుంది. అందుకే వైన్స్ మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి

## ఎమ్మెల్సీ ఎన్నికలకు చురుగ్గా ఏర్పాట్లు

సంబంధిత జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద భద్రతా, సౌకర్యాలు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు, మైక్రో అబ్జర్వర్‌ల నియామకం, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, బ్యాలెట్ బాక్సుల ఓవరాలింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంల వద్ద 24 గంటల భద్రత, సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్లు సీఈవోకు వివరించారు. ఓటరు స్లిప్పుల పంపిణీ, మైక్రో అబ్జర్వర్ శిక్షణ గడువులోగా పూర్తి చేయాలని సీఈవో వారికి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు సీఈవో లోకేశ్‌కుమార్, డిప్యూటీ సీఈవో సత్యవాణి, ఈవీఎం ఇన్‌చార్జి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**పోలింగ్ జరిగే జిల్లాల్లో 27న స్పెషల్ క్యాజువల్ లీవ్**

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నెల 27న ఎన్నికలు జరిగే జిల్లాల్లో ప్రత్యేక సాధారణ సెలవు ప్రకటిస్తున్నట్టు తెలంగాణ సీఈవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం రాష్ట్ర శాసన మండలి ఎన్నికల కోసం సాధారణ సెలవు దినాన్ని ప్రకటించేందుకు ప్రయివేట్ సంస్థలకు ఎలాంటి నిబంధన లేదని తెలిపారు. ఈ క్రమంలో ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు ప్రత్యేక క్యాజువల్ లీవ్‌ను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయుల నియోజకవర్గాల్లో నమోదిత ఓటర్లుగా ఉన్న తమ ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేట్, వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక సంస్థలను ఆదేశించారు.

# భద్రాద్రి పవర్ ప్లాంటు పనులు వేగవంతం చేయండి



ఇలాంటి సంఘటన మళ్లీ పునరావృతమైనప్పుడు విద్యుత్తు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఉండడానికి స్పేర్ గా జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరొక్కొటి కొనుగోలు చేస్తున్నామని, దీనికి కూడా టెండర్ పిలిచినట్లు చెప్పారు.ఎలక్ట్రికల్, మెకానికల్ కు సంబంధించిన అదనపు పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు.జెన్కో పరిధిలోని విద్యుత్తు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలతో ఏదైనా సంఘటన జరిగి ఉత్పత్తి నిలిచిపోతే వీలైనంత తొందరగా పునరుద్ధరణ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడానికి డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ అధికారులతో త్రి సభ్య కమిటీ వేయాలని ఆదేశించారు. విద్యుత్తు ఉత్పత్తిలో తలెత్తిన సాంకేతిక సమస్యను పరిష్కరించడానికి తీసుకోవలసిన అన్ని చర్యల గురించి త్రీ మెన్ కమిటీ నిర్దిష్ట గడువులోగా సమీక్షించి తగిన నివేదికను బోర్డుకు సమర్పించాలని, ఆ తర్వాత బోర్డు నుంచి అనుమతి తీసుకొని విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి చేసి సంస్థకు నష్టం రాకుండా దోహదం దాలన్నారు. సరైన నిర్ణయం సకాలంలో తీసుకునే విషయంలో ఆలస్యం కాకుండాత్రి సభ్య కమిటీ ఉపయోగపడుతుందని వివరించారు.భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి బి.హెచ్.ఈ.ఎల్ వారు చేయాల్సిన పెండింగ్ పనులు, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు ప్లాంటు పనితీరు, వర్షాకాలంలో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణ పనులు, సింగరేణి మైనింగ్ నుంచి భద్రాద్రి పవర్ ప్లాంట్ వరకు బొగ్గు రవాణా చేయడానికి ఏర్పాటు చేస్తున్న రైల్వే లైన్ పనులు, సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పవర్ ప్లాంట్ కు సంబంధించి బిహెచ్ఇఎల్ వారు చేయాల్సిన పెండింగ్ మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ పనుల్లో తప్పనిసరిగా వారు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. వర్షాకాలం సీజన్లో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు తడి బొగ్గుతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం వల్ల సంస్థకు నష్టం వస్తుందని అధికారులు పేర్కొనడంతో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.సింగరేణి మైనింగ్ ప్లాంట్ మణుగూరు నుంచి భద్రాద్రి, థర్మల్ పవర్ స్టేషన్ ప్లాంట్ వరకు కొనసాగుతున్న రైల్వే లైన్ నిర్మాణ పనుల పురోగతి గురించి ఆరా తీశారు. 18.67 కిలోమీటర్ల పొడవునా రైల్వే లైన్ నిర్మాణ పనులకు 201.30 ఎకరాలు భూసేకరణ జరుగుతుందన్నారు. రైల్వే లైన్ పనుల్లో వేగం పెంచడానికి ప్రతి వారం సమీక్ష జరపడంతో పాటు క్యాలెండర్ ఫిక్స్ చేసి పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మరియు సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనుల వేగం పెంచాడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసి టార్గెట్ విధించాలని సూచించారు.భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రంలో ఏ చిన్న సంఘటన జరిగిన పవర్ ప్లాంటు చీఫ్ ఇంజనీర్ పూర్తి బాధ్యత వహించాలని, వెంటనే ఆ విషయాన్ని తనతో పాటు సీఎండి దృష్టికి తీసుకురావాలన్నరు. ఈ విషయంలో ఆలసత్వం వహిస్తే చర్యలుంటాయన్నారు. పవర్ ప్లాంటులో పని చేయడానికి కావాల్సిన నాన్ టెక్నికల్ కార్మికులను ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా స్థానిక గిరిజనులను నియామకం చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు ఉత్పత్తికి వాడుతున్న బొగ్గు ద్వారా వస్తున్న బూడిదను వినియోగంలోకి తీసుకురావాడానికి ఆలోచన చేస్తున్నట్టు వివరించారు.స్థానికి ట్రైబల్ యువతను స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించడానికి బూడిదతో ఇటుకలు తయారు చేయించే యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో బూడిదతో ఇటుకలు తయారు చేసుకునే యువతకు మంచి లాభం చేకూరుతుందన్నారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి సంబంధించి త్రి-డి వాక్ వే మోడల్ తయారు చేయించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జెన్కో డైరెక్టర్లు అజయ్, సచ్చిదానంధం, లక్ష్మయ్య, చీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రావు, రత్నాకర్ రావు, పి.వి శ్రీనివాస్, జేవాకుమార్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలో మోస పోయాను

## నరేందర్ రెడ్డి ఓటమి లక్ష్యంగా పని చేస్తాను. మాజీ డిఎస్పీ మదనం గంగాధర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

కాంగ్రెస్ పన్నిన కుట్రలో మోసపోయానని, కాంగ్రెస్ ప్రభుత్వం తనను మోసం చేసిందని మాజీ డిఎస్పీ మదనం గంగాధర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిఎస్పీ మదనం గంగాధర్ మాట్లాడుతూ..ఒక్కనిగా వచ్చి నా జీవిత నేపథ్యాన్ని, కుటుంబ నేపథ్యాన్ని చూపెట్టి మీ అందరీ ముందు మీ అందరి ఆదరాభిమానాలను గెలుచుకోవాలని అనుకున్న కానీ ఇలా కుట్రలో బలి అవుతానని అనుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. భయపడి, వెనక్కి తగ్గి వ్యక్తిని కాదని కానీ నాపై అభిమానం పెంచుకొని, ఆదరణ చూపిన జనాలను చూస్తుంటే భాద అనిపిస్తుందన్నారు. సంచార జీవితం గడిపిన నాకు కుటుంబంలో ధైర్యమే కనిపించింది తప్ప, భయం ఎక్కడ లేదని అన్నారు. ఐదు నెలల పాటు ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్ళానని. నన్ను అభిమానించిన ప్రతి ఒక్క మేధావికి, సమాజంలోని నిరుద్యోగులకు, పట్టభద్రులు క్షమించాలని కోరారు. ఇండిపెండెంట్ గా దూసుకు పోతున్న నాకు పట్టభద్రుల డిమాండ్ కోసం కాంగ్రెస్ పార్టీ తో కలిస్తే మేనిఫెస్టో సులువు అవుతుందని అనుకోవడం జరిగిందని, ముఖ్య మంత్రి పిలిచినప్పుడు, ఒక వ్యవస్థలో పని చేసిన వ్యక్తిగా నేను వెళ్ళానని మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నా ప్రమేయం లేకుండానే పార్టీ కండువా కప్పి, సోషల్ మీడియాలో కాంగ్రెస్ లో చేరినట్లు ప్రచారం చేయడంతో అవాక్కయ్యనని, నాకు ఫోన్ ద్వారా మేసేజ్ వచ్చింది చూసుకుని షోక్ కు గురయ్యానని అన్నారు. అనంతరం మేలుకొని నాతో పాటు ఉన్న మిత్రులతో చర్చించగా కాంగ్రెస్ లో మేనిఫెస్టో ను అమలు చేస్తామని ముఖ్య మంత్రి సమక్షంలో ప్రెస్ మీట్ పెట్టి నన్ను పరిచయం చేసి పట్టభద్రులకు న్యాయం చేసే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో సరే నని ఒప్పుకున్నామన్నారు. విత్ డ్రా చేసుకొని రావాలని సూచించడంతో విత్ డ్రా చేసుకున్న తర్వాత ఫోన్లో సంప్రదిస్తే ఎలాంటి సరైన సమాధానం ఇవ్వకపోవడంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పట్టించుకోకపోవడం కలచి వేసిందన్నారు. మోస పోయానని తెలుసుకున్నామని, నాకు ఓటు వేద్దామని అనుకున్న వారికి దీంతో న్యాయం జరుగుతుందని అనుకున్నామని కానీ అందుకు విరుద్ధంగా పార్టీ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. నా అనుమతి లేకుండానే నా సమ్మతి లేకుండానే పార్టీ కండువా కప్పడం జరిగిందన్నారు. నాకు ఓటు వేయాలని అనుకున్నారో వారిని క్షమించమని అడుగున్నమన్నారు. నన్ను వంచించిన వారికి ఓటు వేయొద్దన్ని నిర్ణయం తీసుకున్నామని, అర్హులకు ఓటు వేయాలని అనుకుంటున్నామన్నారు.భారతీయ కార్మిక సంఘాల సమైక్య జాతీయ అధ్యక్షులు

గొల్ల వల్లి దయానంద్ రావు మాట్లాడుతూ సంచార జీవితంతో ప్రారంభించి సంచలనం సృష్టించేలా ప్రచారం చేసిన మదనం గంగాధర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా మోసం చేయడం సరికాదన్నారు.

ఇంటెలిజెన్స్ తో ద్వారా సమాచారం తెలుసుకొని పిలిపించి నమ్మక ద్రోహం చేశారని అన్నారు.సారీ గంగాధర్ అంటూ కండువా కప్పి ఫొటోస్ తీసి సోషల్ మీడియాలో వాట్సాప్ లలో పంపించడం జరిగిందని, నిన్ను పార్టీ గుర్తించింది, మంచి స్థానం ఉంటుందని, పార్టీ అండగా ఉంటుందని చెప్పారని, విత్ డ్రా చేసినాక ఎవ్వరూ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని అన్నారు. అభ్యర్థి నరేందర్ రెడ్డి తనకు ఏమి తెలియనట్టు మాట్లాడారని అన్నారు.

మాదిగ సంఘాల మహా కూటమి చైర్మన్ కిరణ్ మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తూ, సంచార జీవితం నుంచి మొదలు కొని, ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన గంగాధర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా కుట్ర పూరితంగా మోసం చేయడం సరికాదని అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో గెలుస్తాడని, నరేందర్ రెడ్డి కి అడ్డుగా ఉన్నాడని ఆలోచించి కుట్రతో విత్ డ్రా చేయించారన్నారు.అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు రక్తాన్ని జలగల్ల పీల్చుకున్న నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ టికెట్ ఇవ్వడం సరి కాదని ఆరోపించారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అక్షర విజేత గజ్వేల్ :

సిద్ధిపేట జిల్లా గౌరారంలోని సెవెన్ హిల్స్ గార్డెన్ లో ఆదివారం రోజు గజ్వేల్ మండల పరిధిలో గల ప్రజ్ఞాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 1994-1995 సంవత్సరంలో పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.దాదాపు 30 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకొని,కష్ట సుఖాలను అడిగి తెలుసుకొని,ఒకరికొకరు పంచుకున్నారు.చిన్ననాడు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను గణాంగ పూల దండలతో సన్మానించారు.అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ దాదాపు మూడు దశాబ్దాల క్రితం మేమంతా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని చాలా రోజుల తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇకనుండి ప్రతి సంవత్సరం తప్పకుండా కలుసుకుంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగిందని అన్నారు.ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు ట్రాక్టర్ పట్టివేత



అక్షర విజేత, మోర్తాడ్

కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని తిమ్మాపూర్ రోడ్డు వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఆదివారం పట్టుకున్నట్టు కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ తరలించి బండారు ప్రభాకర్, ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# చెలిమి ఫౌండేషన్ నిరుపేద కుటుంబానికి అండ



అక్షర విజేత గజ్వేల్:

చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 75వ కార్యక్రమం లో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రెజ్ఞాపూర్ మున్సిపాలిటీ బారత్ నగర్ 19వ వార్డు కు చెందిన గుంటుకు వెంకటేష్ ,పద్మ వీరికి ఇద్దరు కుమారులు ,వెంకటేష్ 30సంవత్సరాలు , ఆరోగ్యం క్షీనించి రెండు నెలల కింద చనిపోయాడు.. వారి నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసా గా సహాయం చేయవలెనని చెలిమి ఫౌండేషన్ సభ్యులు గుంటుకు శ్రీనివాస్ ఫౌండేషన్ దృష్టికి తెలుపగా స్పందించిన వెంటనే చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3500- నిత్యావసర సరుకులు మరియు11500/-నగదును మొత్తంగా 15000 విలువ అందచేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు మంగిలిపల్లి కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్, గుంటుకు శ్రీనివాస్,నాగపూరి రమేష్ ,పెద్దూరి శ్రీనివాస్,గంగిశెట్టి నర్సింలు ,జి.రమేష్ సేటు ,చిలివేరి ప్రదీప్,నాగపూరి బాబు,కానుగుల విఠల్,ఇ కార్యక్రమంలో పిట్ల నాగరాజు, మహిపాల్ రెడ్డి, గుళ్ళ రాజు ,గుంటుకు లక్మణ్ ,రొడ్డ నవిన్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు

## విద్యార్థిని పరీక్ష కేంద్రానికి చేరవేసిన మహేశ్వరం పోలీస్ సిబ్బందికి హ్యాట్సాప్

అక్షర విజేత మహేశ్వరం









రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మహేశ్వరం పోలీస్ సిబ్బంది మరోసారి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

కందుకూరు మండలంలోని ఎన్ఆర్ఐ కళాశాల కేంద్రంలో పరీక్ష రాయాల్సిన రిక్షిక అనే విద్యార్థిని మహేశ్వరం లో ఉన్న కందుకూర్ గురుకుల పాఠశాలకు చేరుకుంది, అయితే అక్కడ సిబ్బంది రిక్షిక హాల్ టికెట్ చెక్ చేసి ఈ సెంటర్ ఇక్కడ కాదు కందుకూరు మండలం కొత్తూరు గేట్ ఎన్ఆర్ఐ కాలేజ్ లో అన్నారు, ,అయితే,ఆమె తల్లి మాత్రమే అక్కడ ఉండడంతో,పరీక్ష కేంద్రానికి వెళ్లడానికి వీలుకాలేదు.ఈ విషయం తెలుసుకున్న మహేశ్వరం పోలీస్ పెట్రోలింగ్ వాహనంలోని పీసీ వెంకటేష్, డ్రైవర్ పీసీ మహేందర్ వెంటనే స్పందించి, పోలీస్ వాహనంలో 10:40కి విద్యార్థినిని కందుకూరు ఎన్ఆర్ఐ కళాశాలకు తీసుకెళ్లి, 10:55 గంటలకు పరీక్ష కేంద్రంలో సకాలంలో వదిలిపెట్టారు.విద్యార్థిని సమయానికి పరీక్షకు హాజరు కావడానికి సహాయపడిన మహేశ్వరం పోలీస్ సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజలు పోలీసులకు అభినందనలు తెలియజేశారు,

# శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కోటగుళ్లు

## ముఖ్యఅతిథిగా హాజరుకానున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర విజేత ,గణపురం:

గణపురం మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 26 బుధవారం నుండి 28 శుక్రవారం వరకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలునిర్వహించనున్నారు. 26న ఉదయం గణపతి పూజతో అర్చకులు గంగాధర్, నాగరాజులు కార్యక్రమాలకు అంకురార్పణ చేయనున్నారు. మొదట గణపతి పూజతో పూజలు ప్రారంభం కానున్నాయి. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం మధ్యాహ్నం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ, రాత్రి 8 గంటలకు శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. 27 గురువారం ఉదయం స్వామివారికి మహా అన్నపూజ, 28 శుక్రవారం సాయంత్రం స్వామివారి ఊరేగింపు జరగనుంది. శివరాత్రి జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయ శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. శివరాత్రి మహోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు హాజరుకానుండగా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకరించి జాగరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొనవలసిందిగా ఆలయ కమిటీ కోరారు.





# టిఆర్ఎస్ కుట్రవల్లే రాజలింగమూర్తి హత్య

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్



అక్షర విజేత, గణపురం:

గణపురం మండలం టిఆర్ఎస్ కుట్రవల్లే రాజలింగమూర్తి హత్య జరిగిందని భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేపాక రాజేందర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన నాగెల్లి రాజలింగమూర్తి హత్య బి ఆర్ ఎస్ పార్టీ కుట్రేనని. నాగేల్లి రాజలింగమూర్తి హత్య భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అనుచరుడు. భూపాలపల్లి మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబుకు సంబంధం ఉందని ఈ హత్యలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ సీఎం కేసీఆర్ ,కనుసన్నల్లో హత్య జరిగిందని ఇట్లాంటి హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. ఇది కేవలం కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతిని ప్రశ్నించినందుకే హత్య చేయడం జరిగిందని విమర్శించారు .హత్యలో ఎంత పెద్ద నాయకులు ఉన్నా . పూర్తిస్థాయి విచారణ జరిపి నేరస్తులను కఠినంగా శిక్షించి రాజలింగమూర్తి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ . సీనియర్ నాయకులు బోనాల రాజమౌళి, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ.మాజీ ఎంపీటీసీ దూదయ్య.మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ , సీనియర్ నాయకులు ఇమ్మడి వెంకటేశ్వర్లు. దూడపాక దుర్గయ్య. మాజీ వార్డ్ మెంబర్ లు గంధం ఉదయాకర్,మోటం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఇసుక లొల్లి ఏందో



**అక్షర విజేత, మోర్తాడ్**

తక్కువ ధరకే ప్రజలకు ఇసుక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో గ్రామాలలో జరుగుతున్న ఇసుక రవాణాలో రోజుకోలొల్లి జరుగుతోంది. అధికార ప్రతిపక్ష నేతల ఆరోపణ యుద్ధంలో ఇసుకను ఖరీదు చేసిన వినియోగదారులు ఇక్కట్లు పడుతున్నారు. బాల్కొండ ఆర్మూర్ నియోజకవర్గాల పరిధిలో ప్రవహించే పెద్దవాగు ఇసుకకు కేంద్ర బిందువుగా ఉంది. ఒకనాడు ఎడ్లబండ్లపై ఇసుక తెచ్చుకున్న ఎలాంటి ఇబ్బందు ఉండేది కాదు. రాను రాను ఇసుక వ్యాపారం కాసులు కురిపిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం గ్రామాల్లో ఇది హాట్ టాపిక్ గా మారింది. వాస్తవానికి గతంతో పోలిస్తే ప్రస్తుతం ఇసుక ధరలు భారీగానే తగ్గాయని చెప్పవచ్చు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కాంట్రాక్టర్లు మారుతుండటం, పార్టీ నేతలే కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో ఇసుక రవాణా వివాస్పదంగా మారుతుంది. పాలక ప్రతిపక్షాల నేతల మాటల యుద్ధంలో అధికారుల పరిస్థితి సైతం కరవమంటే కప్పకు విడామంటే పాముకు కోపంగా తయారైంది. గత ప్రభుత్వ హయాంలో కేవలం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ క్వారీ ద్వారానే ఇసుక రవాణా పెద్ద మొత్తంలో జరిగేది. ఆ సమయంలో ట్రాక్టర్ ఇసుక ధర 5000 దాటిన సందర్భాలు కూడా కోకోల్లలు. యథేచ్ఛగా జరిగిన ఇసుక వ్యాపారంలో డబ్బులు కూడా పెద్దమ్మతంలోని చేతులు మారాయి అన్నది బహిరంగ రహస్యం. ప్రస్తుతం అధికారులకు వచ్చిన ప్రభుత్వం ప్రజలకు ఇసుకను తక్కువ ధరకే అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. గతంలోలా కాకుండా మోర్తాడ్, వేల్పూర్, ఏర్గట్ల తదితర మండలాలలోని పెద్దవాగు నుండి ఇసుక రవాణాకు వారు ఏర్పడ్డాయి. తక్కువ వేబిలులతో ఎక్కువ సంఖ్యలో ఇసుక ట్రిప్పులు వెళుతున్నాయి అన్న విషయం ప్రధాన ఆరోపణగా వినిపిస్తోంది. నిబంధనలకు లోబడే ఇసుక రవాణ జరుగుతుందని అధికారులు చెబుతున్నప్పటికీ పట్టించుకోని పలువురు నాయకులు ఇసుకపై యుద్ధమే చేస్తున్నారని చెప్పవచ్చు. అయితే తాము ఎలాంటి తప్పిదాలు చేయడం లేదని ప్రభుత్వ ఆదేశాలు అధికారుల మార్గదర్శకాల మేరకే ఇసుకను తక్కువ ధరలకు ప్రజలకు అందిస్తున్నప్పటికిని ప్రతిపక్ష పార్టీల నాయకులు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని, అధికార పార్టీ నాయకులు బాహటంగానే విమర్శిస్తున్నారు. నిజం చెప్పాలంటే ప్రస్తుతం ఇసుక ట్రాక్టర్ ధర మోర్తాడ్ మండలంలో 3000 రూపాయల వరకు మండలం దాటితే 3300 రూపాయల వరకు వసూలు చేస్తున్న విషయం విధితమే. గతంలో ఇబ్బందులు పడ్డ ప్రజలకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అయినప్పటికీని పలువురు నేతలు దీనిని వ్యాపారంగా చూపిస్తూ ప్రజలకు లబ్ధి చేకూరకుండా అడ్డుకుంటున్నారని, ఆయా గ్రామాల ఇసుక కాంట్రాక్టర్లు అంటున్నారు. ప్రస్తుతం గ్రామాలలో ఇది హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుతం కొన్ని ప్రచార సాధనాలు కూడా ఇదే అంశంపై దృష్టి సారిస్తూ వస్తుండటంతో దీని వెనుక ఏదో అంశం ఉండి ఉండవచ్చని, దానివల్ల తాము ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఇస్తారు ఖరీదు చేస్తున్న వినియోగదారులు వాపోతున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న ఇసుక రవాణా విషయంలో ఏర్పడుతున్న సంఘటనలు పునరావృతం కాకుండా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. కొందరు మాత్రం కావాలని ఇసుక రవాణా విషయంలో ఆటంకాలు సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సంఘటనలు కనిపిస్తున్నాయని, అందువల్ల గ్రామపంచాయతీల అనుమతితో ఇల్లు నిర్మిస్తున్న వారికి నేరుగా ఇసుకను అందించే ప్రయత్నం చేయాలని గృహ నిర్మాణదారులు కోరుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనల వల్ల సమయానికి ఇసుక అందక ఇళ్ల నిర్మాణాలు ఆగిపోతున్నాయని, జిల్లా అధికారులు దృష్టి సారించి ఇసుక రవాణాలో ప్రస్తుతం ఏర్పడుతున్న ఆటంకాలు ఏర్పడకుండా చూడాలని, గృహ నిర్మాణదారులు కోరుతున్నారు. ఇసుక రవాణా విషయంలో ప్రభుత్వం కూడ పూర్తి స్థాయిలో ద్రుష్టి సారించి అనుకున్న లక్ష్యం మేరకు తక్కువ ధరకే ఇసుక వచ్చేలా చూడాలని వారు అభిప్రాయపడుతున్నారు.

# బాదిత కుటుంబాల పరామర్శించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**అక్షర విజేత, ఏర్గట్ల**

మండల కేంద్రంలో ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన పలు ఆత్మీయ కుటుంబాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. మండల కేంద్రంలోని ఉట్నూర్ గోవర్ధన్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని, ఏలేటి బాలకిషన్ తల్లి మరణించగా వారి కుటుంబాన్ని, వెలిశాల శ్రీనివాస్ తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గ్రామ శాఖ అధ్యక్షుడు దేవుడు నరసయ్య ఇటీవల గాయపడగా ఆయనను పరామర్శించి గాయం నుంచి తొందరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ తల్లి సాక్షిగా ఇసుకపై బహిరంగ చర్చకు సిద్ధం

- బీఆర్ఎస్ పార్టీపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు
- ఏర్గట్ల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**అక్షర విజేత, ఏర్గట్ల**

ఏర్గట్ల మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం, మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ రెడ్డి ఫేస్బుక్ వేదికగా చేసుకుని మా పార్టీ, నాయకుడిపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని, మా ప్రభుత్వ హయాంలో 6 వేలకు ఒక ట్రాక్టర్ ఇసుకను ప్రజలకు అమ్ముకుని సొమ్ముచేసుకున్నట్లు పదే పదే ఆరోపణలు చేస్తున్నారని, ఇసుక విషయంలో మా ప్రభుత్వ పాలన సమయంలో అవినీతి జరిగిందో ఇప్పుడు అవినీతి జరుగుతుందో తెలంగాణ తల్లి విగ్రహం సాక్షిగా బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పాలన కాలంలో ప్రజలకు ఇసుక అవసరం ఉంటే ఎమ్మార్వో, ఆర్డీవోకు అర్జీ పెట్టుకుని ప్రజలు ఇసుక వే బిల్లులు తెచ్చుకున్నారని, ప్రస్తుతంలాగా 34 వే బిల్లులకు 300 ట్రాక్టర్ల ఇసుకను అక్రమ రవాణా చేయలేదని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. మా కార్యకర్తల ఇసుక ట్రాక్టర్లు మాత్రమే నడవాలని నువ్వు హుకుం జారీ చేయడం వెనక మతలబు ఏంటో అర్థం కావడం లేదని అన్నారు. అసలు ఇసుకకు నీకు సంభంధం ఏంటని, ప్రజలకు ఇసుక అవసరం ఉంటే నేరుగా ఎమ్మార్వోను కలిసి, ఆర్డీవో ద్వారా అనుమతులు తెచ్చుకుంటారని, నీవు ఇసుక వ్యాపారం చేసుకోవాలంటే చేసుకో గాని, మా నాయకుల మీద, పార్టీ మీద అనవసరమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిస్తున్నామని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలతో ఇసుకను తీస్తూ పైగా మాపై ఆరోపణలు చేయడం దొంగనే దొంగాదొంగాని అరిచినట్టువుందని సంవత్సరం నుండి సంయమనం పాటించామని అనవసర ఆరోపణలు చేస్తే చూస్తూ సహించబోమని హెచ్చరిస్తున్నమన్నారు. గత ప్రభుత్వాలయంలో ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా ఎవరు వేబీల్లు తెచ్చుకున్న ఇంటి నిర్మాణ యజమానులే నేరుగా ట్రాక్టర్లు పెట్టుకొని పోసుకున్నారన్న విషయం గ్రహిస్తే మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత



**అక్షర విజేత, ఏర్గట్ల**

మండలంలోని బట్టాపూర్ గ్రామంలో ఐదు రోజుల క్రితం ప్రారంభమైన మండల స్థాయి క్రీకెట్ టోర్నమెంట్ క్రీడలు శనివారంతో ముగిసాయి. మొత్తం పదహేను జట్లు పాల్గొనగ నాగంపేట్ గ్రామానికి చెందిన క్రీకెట్ క్రీడాకారులు మొదటి బహుమతి గెలుపొందారు. వారికి పదివేల రూపాయల నగదు కప్పు, ద్వితీయ బహుమతి బట్టా పూర్ గ్రామానికి చెందిన యువకులు గెలుపొందారు. వారికి ఐదు వేల నగదు కప్పు ఆందుకున్నారు. ఇట్టి బహుమతులను గ్రామానికి చెందిన బాంపల్లి రాజు రెడ్డి, స్థానిక యువకుడు మూడ్ దయానంద్, అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు అజీమ్, నాగరాజ్, నరేందర్ యాదవ్, వర్షిత్ గౌడ్, ప్రవీణ్ యాదవ్, గద్దల గణేష్, సాయి, పవన్ గౌడ్, సతీష్ గౌడ్, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ నియోజకవర్గం పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం





-పాల్గొన్న మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గ పట్టబద్రుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కమ్మర్ పల్లి - మోర్తాడ్ మధ్యలో గల లలిత గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలను కల్పించబోతుందని రిజర్వేషన్ల పరంగా ఒక విప్లవాన్ని తీసుకురాబోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో నిరుద్యోగులను నిండా ముంచిందని నోటిఫికేషన్ లు వేస్తే కోర్టులలో మగ్గిపోయాయని ఉద్యోగాల కోసం నిరుద్యోగులు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూశారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 55 వేల ఉద్యోగాలను కల్పించిందని రానున్న రోజుల్లో ఉద్యోగ క్యాలెండర్ను విడుదల చేసి లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చుట్టారని తెలిపారు. ఏ ముఖ్యమంత్రి చేయని సాహసం కులగణనను చేపట్టి బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో ప్రజలకు ప్రశాంతమైన వాతావరణ ఏర్పడిందని ప్రజా ప్రభుత్వంలో సామాన్యుడి కట్టుకోవాలనుకునే ప్రజలకు 3000 రూపాయలకే ఇసుక ట్రాక్టర్ అందిస్తూ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాన్ని నెరవేరుస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఎండిసి ఛైర్మన్ ఈరవత్రి అనిల్, సీడ్ కార్పోరేషన్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, మోర్తాడ్ కమ్మరపల్లి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాలుగోన్నారు.

# హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ హామీల అమలు ఎక్కడ





## -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నగరంలో పాత కలెక్టర్ మైదానం, అమరవీరుల పార్క్ లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల తరుపున అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో వీరులు ఆత్మబలిధానం చేసుకుంటే వారి త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్ ను బొంద పెడితే అదే తోవలో పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి కూడ మేధావులు, విద్యావంతులు ఓటుతో తగిన బుద్ది చెప్పాలన్నారు. హైదరాబాద్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా కాంగ్రెస్ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీలు ఎన్ని అమలు చేసారో ముఖ్యమంత్రి రేవంత్ సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలు, హామీలలో అమరవీరుల కుటుంబాలకు 25 వేలు, యువతకు ఏడాది కాలంలో 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు 4వేల భృతి, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు 15వేలు, 18 సంవత్సరాలు నిండిన యువతులకు ఎలక్ట్రికల్ స్కూటీ, విద్య భరోసా ఇవన్నీ ఉత్తుత్తి హామీలేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేక వారి పదవి కాలాన్ని పెంచి వారి నేత్తిమీద భారం మోపుతూ మరో పక్క నిరుద్యోగత పెంచిన బీఆర్ఎస్ తోవాలోనే కాంగ్రెస్ నడుస్తుందన్నారు. 317 జీవోకు వ్యతిరేకంగా బిజెపి పోరాడి లాఠీ దెబ్బలు తిని, జైళ్లకు పోయిన సందర్భన్ని గుర్తు చేసారు. మండలిలో నిరుద్యోగుల తరుపున, టీచర్ల సమస్యల తరుపున ప్రశ్నించే గొంతుకలు కావాలి కానీ గులాంగిరి చేసే గొంతుకలు కాదాన్నారు. నిరుద్యోగ యువత, టీచర్స్ పక్షాన పోరాడే బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్యకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఎల్లమ్మకు బోనం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ఎల్లమ్మగుట్టలోని ఎల్లమ్మ ఆలయ దశమా వార్షికోత్సవం సందర్భంగా ఎల్లమ్మ ఆలయ గుడి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అతిపురాతనమైన ఎల్లమ్మ ఆలయానికి ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. గత మూడు రోజులుగా పూజ, హెూమం, నైవేద్యం కార్యక్రమాలు భక్తులందరు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించడం తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేల ఉందన్నారు. ఆది పరశక్తి ఎల్లమ్మ ఆశీస్సులతో ఇందూర్ నగర ప్రజలందరు సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యలతో, రైతులకు సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ న్యాలం రాజు, బొబ్బిలి వేణుగోపాల్, రెంజర్ల నరేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# లహరి బోటేక్ పారంభోత్సవంలో పాల్గొన్న శ్రీకాంత్

పెద్దపులి నాగారం గ్రామంలో ఆదర్శంగా నిలుస్తున్న మహిళలు
తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్




అక్షర విజేత మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... లహరి బ్యూటిషన్ ప్రారంభించడం జరిగింది. ఇక్కడ మగ్గం వర్క్, లేడీస్ ఎంపోరియం, సారీస్ మరియు మ్యాచింగ్ సెంటర్, అన్ని రకముల ఫ్యాన్సీ డ్రెస్సెస్, అతి తక్కువ ధరలో చీరలు లభించును, అడ్రస్ పెద్దపులి నాగారం గ్రామంలో... కోట మైసమ్మ అమ్మవారి గుడి వెనకాల ఈ యొక్క. లహరి బ్యూటిషన్ ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో... మేనేజ్మెంట్. విజయరామ సాయిభద్రం మరియు కుటుంబ సభ్యులు. ఈ యొక్క కార్యక్రమంలో.. గ్రామస్తులు పాల్గొనరు.



# పంట చేనులో శిశువుకు ఉయ్యాలో



అక్షరవిజేత మామడ:

ఒకవైపు ఆరుంగాలాలు శ్రమించి పండించిన పసుపు పంట చేతికొచ్చి ఉడుకబెట్టే పనుల్లో నిమగ్నమైన కుటుంబం...మరోవైపు మండుటెండలో తమతో పాటు వున్న బిడ్డకు కర్రలతో టెంటు వేసి బట్టలతో కప్పి చీరలతో ఉయ్యాలను చేసి తమ బిడ్డను అందులో పడుకోబెట్టి అటు పని ఇటు బిడ్డ ఆలనాపాలనా చూస్తున్న వ్యవసాయ కుటుంబం అక్షరవిజేత కంట పడటం తో అరుదైన ఈ దృశ్యాన్ని చరవాణి లో బంధించి అందరితో పంచుకోవడం ఒక అనుభూతి....పసిప్రాయం లో వున్న తమ బిడ్డలను తల్లిదండ్రులు ఏవిధంగా వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ,నిర్లక్ష్యం చేయకుండా జీవనం సాగించడం అనేది ఎదిగిన సంతానం గుర్తుంచుకోవలసిన ఒక పాఠం....

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన సేవాదళ్ అధ్యక్షుడు గద్దగుడ్డి హరి



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మహేశ్వరం నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు గద్ద గూటి హరికృష్ణ ముదిరాజ్, స్కూల్లో విజిట్ చేయడం జరిగింది హరికృష్ణ, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది విద్యార్థులకు మాట్లాడుతూ సరైన టైంలో భోజనం వడ్డించి మెనూ ప్రకారం అందిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . పండ్లు గుడ్లు అందించాలని స్కూల్ టీచర్లకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కర్రెల్ల రాములు . కటికల పరమేష్. శేపి. తదితరులు పాల్గొన్నారు.

# పొన్కల్ లో శబరిమాత ఆశ్రమ గృహప్రవేశం



అక్షరవిజేత మామడ:

మండలంలోని పొన్కల్ గ్రామంలో ఆదివారం శబరిమాత ఆశ్రమ గృహప్రవేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలదాస్ మహారాజ్, అర్చకులు రవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,యజ్ఞం చేశారు. శబరిమాత పాదపూజ చేసారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇందులో భక్తులు లక్ష్మి, రాజవ్వ, సుశీలా, నారాయణ, ముత్తవ్వ,రాధా,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవలాల్ జయంతి ఉత్సవాలు

**సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్**

అక్షరవిజేత,దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం 286వ సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతి దేవరకొండ ప్రాంతంలో ఘనంగా నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో భోగ బండార్ కార్యక్రమం నిర్వహిస్తూ నైవేద్యం స్వీట్ తో పలహారం ఇస్తూ ఆటపాటలతో సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం నాయకులు బంజారా సేవా సంఘం నాయకులు అధికారులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మహేశ్వరం పోలీస్ సిబ్బందికి. హ్యాట్సాప్

- కందుకూరులో రాయవలసిన గురుకుల పాఠశాలలో...
- ఎగ్జామ్ ఉండగా.. మహేశ్వరం వచ్చిన రిక్షిక అనే అమ్మాయి
- మహేశ్వరం పీటర్ మొబైల్ 2 పోలీస్ సిబ్బంది
- బందోబస్తులో ఉన్న పిసి వెంకటేష్, డ్రైవర్ పిసి మహేందర్,



అక్షర విజేత మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం పోలీస్ సిబ్బంది. తక్షమే స్పందించి. మహేశ్వరం పీటర్ మొబైల్ 2 పోలీస్ వాహనంలో మన్సాన్‌పల్లిలో గురుకుల పరీక్ష బందోబస్తు ఏర్పాటు ఉన్న పోలీస్ సిబ్బంది. ఒక విద్యార్థి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలకు వచ్చాడు. రిక్షిక అనే అమ్మాయి తన పరీక్ష రాయడానికి మహేశ్వరం గురుకుల పాఠశాలకు వచ్చింది. అయితే, ఆమె కందుకూరు మండలంలోని ఎన్ఆర్ఐ కళాశాల కేంద్రం కావడంతో, ఆ సమయంలో ఆమె తల్లి మాత్రమే అక్కడ ఉంది. ఆ సమయంలో వాళ్లకి వెళ్ళడానికి ఏమీ లేకపోవడంతో, మహేశ్వరం పెట్రోలింగ్ వెహికల్ లో పిసీ వెంకటేష్, డ్రైవర్ పిసి మహేందర్ ఆమెను పోలీసు వాహనంలో 10:40 కందుకూరు ఎన్ఆర్ఐ కళాశాలకు తీసుకెళ్లి 10:55 గంటలకు కందుకూరు పరీక్ష కేంద్రంలో వదిలిపెట్టి రావడం జరిగింది పోలీస్ సిబ్బందికి కుటుంబ సభ్యులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# కందుకూరులో ఐడిటీవి న్యూస్ ఛానల్ ప్రారంభిం

- సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి ఐడీటీవీ అధినేత అంజిబాబుతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా పనిచేయాలి ఎమ్మెల్యే



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ఐడి టీవీ (ఐడి టీవీ ) న్యూస్ ఛానల్ మహేశ్వరం నియోజకవర్గ కార్యాలయాన్ని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి,(ఐడి టీవీ ) అధినేత అంజిబాబు,తో కలిసి ప్రారంభించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ ఐడి టీవీ న్యూస్ ఛానల్ మా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరు మండల కేంద్రంలో ప్రాంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా వ్యవహరించాలన్నారు,

కార్యక్రమంలో

కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,






# గడ్డిపల్లి మోడల్ స్కూల్లో ఘనంగా వార్షిక (అన్యువాల్ డే)



అక్షర విజేత, గరిడేపల్లి

గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్లో వార్షిక దినోత్సవం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఆదర్శ పాఠశాలల డిప్యూటీ డైరెక్టర్ నెల్లూరు దుర్గాప్రసాద్ పాల్గొని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను అభినందిస్తూ, వారికి మెమెంటో అందజేశారు. విద్యార్థులు కష్టపడి రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని గురువుల పట్ల, సమాజం పట్ల మంచి వైఖరిని కలిగి ఉండాలని, పరీక్షలకు శుభాభి వందనాలు తెలియజేశారు. అలాగే క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ బహుమతులను తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్నకుమారి మరియు ఉపాధ్యాయ సిబ్బంది బహుమతులు అందించారు. డాక్టర్ జె ప్రసన్నకుమారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలలో కూడా ప్రతిభను కనపరచి మీ లక్ష్యాలను అందుకోవాలని వారికి శుభాశీస్సులు కలగాలని ఆశీర్వదించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు పార్టీ సమావేశంలో విద్యార్థులు తమ కళాశాల అనుభవాలను, మిత్రులతో పంచుకుంటూ ఈ కళాశాలకు మరియు చదువు నేర్పిన గురువులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ కళాశాల పేరును నిలబెడతామని, కచ్చితంగా మా లక్ష్యాలను చేరుకుంటామని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులందరూ తమ గమ్యం



చేరుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ జె. ప్రసన్నకుమారి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహేందర్‌ను పరామర్శించిన చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

అనారోగ్యంతో బాధపడుతున్న నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా రిపోర్టర్ మహేందర్ ను చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ ఆదివారం వికారాబాద్ లోని మహేందర్ ఉన్న ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ త్వరగా కోలుకుంటారని, అధైర పడొద్దని అన్నారు. ఏ అవసరం ఉన్న తమకు ఫోన్ చేయాలని, అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. మహేందర్ ను కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ ఘనపురం ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# బిజెపి పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పులి సర్వోత్త రెడ్డి అభ్యర్థిని గెలిపించుకోండి

## దేవరకొండ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు వస్కుల సుధాకర్



అక్షరవిజేత, దేవరకొండ

భారతీయ జనతా పార్టీ దేవరకొండ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా దేవరకొండ పట్టణానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఓటర్లను ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థించి పులి సరోత్త%శీ% కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరడమైనది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, ఒ బి సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండాల అంజయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, గంజి హరి,చండీశ్వర్, రెడ్డి శంకర్, కుంభం తిరుపతి గౌడ్ పున్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ఓడిస్తున్న సీఎం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

సీఎం తన పదవి కాపాడుకోవడానికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ఓడిస్తున్నారని బక్క జడ్సన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, తెలుగుదేశం పూర్వ కార్యకర్త అయిన మేడిపల్లి సత్యం, అతనికి అత్యంత సన్నిహితుడైన ప్రసన్న హరికృష్ణ కొరకు ఎమ్మెల్సీ బీఫామ్ కొరకు విస్తృతమైన కృషి చేసినప్పటికీ టికెట్ ప్రయంత్రించినప్పటికీ ఐటి ఇండస్ట్రీస్ మంత్రి శ్రీధర్ బాబు తన పంతం నెగ్గించుకొని నరేందర్ రెడ్డికి ఇప్పియ్యడం జరిగిందన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా 42 అసెంబ్లీలు ఉన్నటువంటి ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో రామచంద్రపురం నుండి ఆదిలాబాద్ వరకు దుదిల్ల శ్రీధర్ బాబు పేరు మారుమోగుతుందని తలచిన రేవంత్ రెడ్డి తనకు అనుకూలంగా ఇదివరకే ఉప ముఖ్యమంత్రి రేసులో ఉన్నటువంటి పొన్నం




ప్రభాకర్ ను రంగంలో దించి ప్రసన్న హరికృష్ణను ఇండిపెండెంట్గా నామినేషన్ వేయించడం జరిగిందన్నారు. అనంతరం ప్రసన్న హరికృష్ణ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆయన సూచనల మేరకు టికెట్ కోసం టిఆర్ఎస్ పార్టీని ఆశ్రయించడం జరిగిందన్నారు. అక్కడ కూడా చుక్కలు రావడంతో బిఎస్పి బీఫామ్ తెచ్చుకొని పోటీలో ఉంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విధంగానైనా శ్రీధర్ బాబు యొక్క అభ్యర్థిని ఓడించాలని కంకణ బదుద్దై ఉన్నారు. ఈ కుట్ర కోణం వెనక అసలు కారణం ఏంటంటే ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి తనకు పదవి గండం ఉందని గ్రహించి శ్రీధర్ బాబు ప్రాబల్యాన్ని నియంత్రించాలని ఏ విధంగానైనా కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించాలన్న వ్యూహంలో భాగంగా రేవంత్ రెడ్డి ఈ పండగని పండుతున్నారు. ఇదివరకే తనకు పోటీదారులైన లేక తన గూర్చి అసమతి వ్యక్తం చేసిన నాయకులను నాయకులైన జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, మధు యాష్కి ని వ్యూహాత్మకంగా ఓడించిన విషయం మనందరికీ తెలిసిందే. అదే పందాలు వెళ్తున్న రేవంత్ రెడ్డి ప్రస్తుతానికి కరీంనగర్ కేంద్రంగా పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు నాయకత్వాన్ని నియంత్రించాలని అదే వ్యూహాన్ని మరొకసారి మన ముందుకు తీసుకువస్తున్నారు గనుక ప్రజలు దీని గ్రహించాలని కోరుకుంటున్నామన్నారు. గత 34 సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా కృషి చేసిన నన్ను ఏ విధంగా నియంత్రించారు మీ అందరికీ తెలిసిందన్నారు. ఈ సందర్భంగా మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టబదులందరూ కూడా నా అభ్యర్థిత్వాన్ని పరిశీలించి మీ యొక్క విలువైన ఓటుతో నన్ను బలపరచగలరని విన్నవించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రచారం



అక్షర విజేత,చొప్పదండి:

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా చొప్పదండి మండల కేంద్రంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి రాష్ట్ర బిసి రవాణా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని, హామీ ఇచ్చిన ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసి చూపిస్తామన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తే మరింత ఉత్సాహంగా ముందుకెళ్తామని, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఏకమయ్యాయని అన్నారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నరేందర్ రెడ్డిని గెలిపిస్తే ప్రభుత్వానికి, పట్టభద్రులకు వారధిగా పని చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# దుబాయ్‌లో జాబ్..లక్షల్లో జీతం

- -నిజామాబాద్ జిల్లాలో ఘరానా మోసం
- -నిరుద్యోగుల నిలువు దోపిడీ
- -అమాయకులకు టోపీ పెట్టిన కస్పా శ్యామ్
- -ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అండతోనే దుబాయ్ స్కామ్
- -మోసగాడు శ్యామ్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ముఖ్య అనుచరుడు
- -ఉద్యోగాల పేరుతో ఆశావహులకు గాలం
- -కోట్లు కొట్టేసిన శ్యామ్ మాయాజాలం
- -35మందికి టోకరా, రూ. 3.5కోట్ల వసూళ్లు
- -లబోదిబోమంటున్న బాధితులు
- -నిలదీసిన బాధితులను నిర్బంధించి హింసిస్తున్న శ్యామ్ ముఠా

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

దుబాయ్ లో ఉద్యోగాలిపిస్తామని, లక్షలలో వేతనాలు వస్తాయని నమ్మబలికి అమాయక నిరుద్యోగులను నిలువునా ముంచిన ఉదంతం వెలుగు చూసింది. అమలాపురం నుంచి ఆర్మూర్ నియోజకవర్గం వరకూ విస్తరించిన ఈ దుబాయ్ జాబ్ స్కామ్ ప్రధాన పాత్రధారి నందిపేట్ మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన కస్పా శ్యామ్ అని బాధితులు ఆరోపిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో కలకం సృష్టించిన ఈ ఘరానా మోసంతో నిరుద్యోగుల నిలువు దోపిడీ చేసి అమాయకులకు టోపీ పెట్టిన కస్పా శ్యామ్ ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ముఖ్య అనుచరుడు కావడం గమనార్హం. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అండతోనే శ్యామ్ ఈ దుబాయ్ ఉద్యోగాల స్కామ్ కు పాల్పడ్డాడని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. ఉద్యోగాల పేరుతో ఆశావహులకు గాలం వేసి కోట్ల రూపాయలు కొట్టేసిన శ్యామ్ మాయాజాలం చూసి నందిపేట్ మండల వాసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 35మంది నిరుద్యోగులను మోసగించి వారి నుంచి మూడున్నర కోట్ల రూపాయలను వసూలు చేసిన బ్రోకర్ శ్యామ్ ఉద్యోగాలిప్పించకుండా నిలువునా ముంచాడు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లి పేద కుటుంబాలకు కన్నీళ్లు మిగిల్చిన శ్యామ్ మోసాన్ని తలచుకుని బాధిత కుటుంబాలు లబోదిబోమంటున్నాయి. ఇదేం అన్యాయమని నిలదీసి తమ డబ్బులు తమకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న బాధితులను శ్యామ్ ముఠా నిర్బంధించి హింసిన్నారు. మంచి ఉద్యోగం వస్తుందని, లక్షల్లో జీతం జేబులో పడుతుందని ఏజెంట్ శ్యామ్ చెప్పిన మాయ మాటలు నమ్మిన నిరుద్యోగులు కష్టాల్లో కూరుకుపోయారు. శ్యామ్ మాయాజాలంలో చిక్కుకున్న దాదాపు 35 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో అతడికి మూడున్నర కోట్ల రూపాయలు సమర్పించుకున్నారు. నకిలీ పాస్ పోర్ట్, విజిటింగ్ వీసాలతో వారిని దుబాయ్ చేర్చిన శ్యామ్ ముఠా దాదాపు మూడు నెలల పాటు వారిని గదికే పరిమితం చేసింది. తమ ఉద్యోగాలే మయ్యాయని నిలదీస్తే రేపుమాపు అంటూ కాలం గడిపి చివరకు వారిని వదిలేశారు. దీంతో మోసపోయామని గుర్తించిన నిరుద్యోగులు దేశం కాని దేశంలో తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకున్నారు. ఉద్యోగం లేదు సరికదా తినడానికి తిండి కూడా లేక అవస్థలు పడ్డారు. వీసా గడువు కూడా ముగియడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయిన బాధితులు ఎలాగో అలా దుబాయ్ నుంచి బయటపడ్డారు. కాగా రూ. 15లక్షలు ఇచ్చి మోసపోయిన అమలాపురంకు చెందిన ఒక బాధితుడు శ్యామ్ ను కలిసేందుకు నిజామాబాద్ జిల్లా చుట్టూ చెప్పులరిగేలా తిరిగాడు. చివరకు శ్యామ్ ను కలిసి తన డబ్బులు తనకివ్వాలని కోరగా శ్యామ్ అతడి అనుచరులు బాధితుడిని నిర్బంధించి హింసిన్నారు. ఈ వ్యవహారంపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని, సూత్రధారులను, పాత్రధారులు పట్టుకోవాలని, శ్యామ్ చేతిలో మోసపోయిన వారికి న్యాయం చేయాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.

